# నేటి సామాన్యుడు

తెలుగు దినపత్రిక

THE POWER OF COMMON MAN

పబ్లిషర్స్: తెలంగాణ- ఆంధ్రప్రదేశ్ సంపుటి: 02 సంచిక: 187 20 ఆదివారం జులై 2025 పేజీలు: 4 వెల: రూ. 3/-


## హైకోర్టు సీజేగా ప్రమాణస్వీకారం

రాజ్‌భవన్‌లో జస్టిస్ ఏకే సింగ్ తో ప్రమాణస్వీకారం చేయించిన గవర్నర్



2

## పదేళ్లు నేనే సీఎం

**అని ఎలా చెబుతారు?**

సీఎం వ్యాఖ్యలపై ఆసక్తికరంగా స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



2



# చిట్‌చాట్ చిటపటలు

డ్రగ్స్ ఆరోపణలు, సవాళ్లతో వేడెక్కిన రాజకీయం!

కేటీఆర్‌ను గంజాయి బ్యాచ్‌తో పోల్చిన సీఎం రేవంత్ రెడ్డి

'దమ్ముంటే నిరూపించు', లై డిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధమన్న కేటీఆర్

'బూతులతో ఢిల్లీ కాలుష్యం', హరీష్ రావు తీవ్ర విమర్శలు

తెలుగు రాష్ట్రాల రాజకీయాలకు అంటుకున్న మంటలు

> రేవంత్ రెడ్డి చిట్‌చాట్ వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల రాజకీయాలను మరింత వేడెక్కించాయి. కేటీఆర్, లోకేష్ రహస్య సమావేశాల ఆరోపణలతో బీఆర్ఎస్, టీడీపీ మధ్య సంబంధాలను హైలైట్ చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుండగా, బనకచెర్లపై తెలంగాణ సమాజాన్ని రేవంత్ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎదురుదాడికి దిగుతోంది. మొత్తానికి, ఈ చిట్‌చాట్ రగడ తెలంగాణ రాజకీయాలను తీవ్రంగా కుదిపేస్తోంది. ఈ ఆరోపణలు, సవాళ్లు రానున్న రోజుల్లో ఎలాంటి పరిణామాలకు దారితీస్తాయో చూడాలి.

హైదరాబాద్, జూలై 19: తెలంగాణ రాజకీయాలు ఇప్పటికే బనకచర్ల వివాదంతో భగ్గుమంటున్న తరుణంలో, తాజాగా చిట్‌చాట్ వ్యాఖ్యలు మరింత అగ్గి రాజేశాయి. ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్‌ను గంజాయి బ్యాచ్‌తో పోల్చడం తీవ్ర దుమారానికి దారితీసింది. కేటీఆర్ చుట్టూ ఉండేవాళ్లు డ్రగ్స్ తీసుకుంటారని, అతని మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించాయి. కేటీఆర్ స్నేహితుడు కేదార్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకుని చనిపోయాడని, దానికి సంబంధించిన ఫోరెన్సిక్ నివేదికను కూడా తెప్పించినట్లు రేవంత్ రెడ్డి చెప్పడం తెలంగాణ రాజకీయాల్లో అలజడి రేపింది. అంతేకాదు, లోకేష్‌ను ఎందుకు రహస్యంగా కలిశారో చెప్పాలని, అర్ధరాత్రి లోకేష్‌తో డిన్నర్ మీటింగ్‌లు ఎందుకు చేశారని రేవంత్ ప్రశ్నించారు. సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ వెళ్లడం తప్పా అని ఆయన నిలదీశారు.మరోవైపు, రేవంత్ రెడ్డి చిట్‌చాట్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ తీవ్రంగా మండిపడింది. గంజాయి బ్యాచ్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన కేటీఆర్, డ్రగ్స్ కేసులు ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. లై డిటెక్టర్

మిగతా 2లో

# బీజేపీలో ముసలం

లోకల్ ఎన్నికల టికెట్ల రగడ

కరీంనగర్ కౌంటర్ అటాక్‌తో కల్లోలం!

కొడకా...జోకర్ ఫుల్ అంటూ బండి సంజయ్‌పై ఈటెల రాజేందర్ ఫైర్!



హైదరాబాద్, జూలై 19, : తెలంగాణలో అధికారంలోకి రావాలని కలలు కంటున్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో ఇప్పుడు అంతర్గత కుమ్ములాటలు తారాస్థాయికి చేరుకున్నాయి. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మరియు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మధ్య నెలకొన్న వివాదం రోజురోజుకు ముదురుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈటెల వర్గానికి టికెట్లు ఇవ్వబోనంటూ బండి సంజయ్ పరోక్షంగా చేసిన హెచ్చరికలపై ఈటెల రాజేందర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శామీర్‌పేటలోని తన నివాసంలో ముఖ్య నేతలతో సుదీర్ఘంగా సమావేశమైన ఈటెల, బండి సంజయ్ వ్యాఖ్యలపై తీవ్ర చర్చ జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, బండి సంజయ్‌పై వ్యక్తిగత దూషణలకు దిగారు. "స్ట్రెయిట్ ఫైట్ చేస్తా, నీలాగా స్ట్రీట్ ఫైట్ చేయను" అని బండి సంజయ్‌ను ఉద్దేశించి ఈటెల రాజేందర్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.

**"వాడెవడో సైకోనా, శాడిస్టా?":** బీజేపీలోని అంతర్గత శక్తులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈటెల రాజేందర్, "మేం ధీరునితో కొట్లాడుతాం తప్ప... కుట్రగాళ్లతో కొట్లాడేటోళ్లం కాదు. ఈ కుట్రలను, కుతంత్రాలను చేసే వారి సంగతి తేల్చాల్సిన శక్తి

మిగతా 2లో

# హైదరాబాద్‌లో కుండపోత

హైదరాబాద్‌లో భారీ వర్షం

వరదనటితో నిండిపోయిన పైగా కాలనీ

హైదరాబాద్, సికింద్రాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

ప్యాట్నీ నాలా నుంచి పైగా కాలనీలోకి ప్రవహిస్తున్న వరద నీరు

మేడ్చల్, వికారాబాద్ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు



హైదరాబాద్: హైదరాబాద్ పలు ప్రాంతాల్లో వర్షం కురుసింది. శుక్రవారం కురిసిన కుంభవృష్టి నుంచి తేరుకోకముందే మధ్యాహ్నం నుంచి మళ్లీ పలు ప్రాంతాల్లో భారీ వాన ముంచెత్తింది. సికింద్రాబాద్, బొల్లారం, మారేడుపల్లి, దిల్‌సుఖ్‌నగర్, చంపాపేట్, సరూర్‌నగర్‌లో వర్షం పడుతోంది. అటు జూబ్లీహిల్స్, పంజాగుట్ట, బేగంపేట, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, యూసఫ్‌గూడ, చంపాపేట్, బోరబండ, లక్డీకపూల్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, ఆర్టీసీ క్రాస్‌రోడ్, చిక్కడపల్లి, అంబర్‌పేట, కాచిగూడ, బర్కత్‌పురా, ప్రాంతాలను వర్షం ముంచెత్తింది. హైదరాబాద్ భారీ వర్షానికి

మిగతా 2లో

# రవాణాకు కొత్త శకం!

హైదరాబాద్ చుట్టూ రింగ్ రైలు

వ్యవసాయం, పరిశ్రమలకు జీవనాడి

దేశంలోనే తొలి ప్రాజెక్టు

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కీలక అడుగు

మెదక్ నుంచి విజయవాడ వరకు జిల్లాల అనుసంధానం



హైదరాబాద్, జూలై 19: ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రహదారులు, రైలు మార్గాల విస్తరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఈ కృషిలో భాగంగానే తెలంగాణలోనూ రవాణా వ్యవస్థ మెరుగుదలకు అనేక ప్రాజెక్టులు వేగంగా జరుగుతున్నాయి. తాజాగా, హైదరాబాద్ చుట్టూ రింగ్ రైలు మార్గం నిర్మించే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు

మిగతా 2లో

## రాజ్యాంగంపై బీజేపీ 'దాడి'

ప్రధాని 42 దేశాలు తిరిగినా మణిపూర్‌కు ఎందుకు వెళ్లలేదు?

"గాంధీ కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేసే కుట్ర"

కాంగ్రెస్ చీఫ్ ఖర్గే సంచలన విమర్శలు!

"ప్రధాని మోదీ ఇప్పటివరకు 42 దేశాల్లో పర్యటించారు. కానీ, గత ఏడాదికి పైగా జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న మణిపూర్‌ను సందర్శించడానికి మాత్రం ఆయనకు సమయం లేదా?" అని ఖర్గే నిలదీశారు.



2

## టెక్ దిగ్గజాలకు ఈడీ షాక్




2

ఆన్‌లైన్ బెట్టింగ్ ఉచ్చులో గూగుల్, మెటా! రూ.6,000 కోట్ల స్కాం

బిగ్ టెక్ సంస్థలకు సమన్లు, సెలబ్రిటీల అరెస్టులు, రాజకీయ ముడుపుల ఆరోపణలు

నేటి సామాన్యుడు
తెలుగు దినపత్రిక THE POWER OF COMMON MAN
ఆదివారం 20-07-2025

## బీజేపీలో ముసలం

ప్రజలకు మాత్రమే ఉంటది. రేపటి గెలుపునకు సంకేతమిచ్చే అడ్డా శామీర్‌పేట అడ్డా. వాడెవడో సైకోనా, శాడిస్టా, మనిషా, పశువా. వాడు ఏ పార్టీలో ఉన్నాడు. వాడు ఎవని అండతో ధైర్యం చేస్తున్నడు. కొడుకా బీ కేర్ ఫుల్" అంటూ బండి సంజయ్‌ను ఉద్దేశించి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు."మేం శత్రువులతో కొట్లాడుతాం. కానీ కడుపులో కత్తులు పెట్టుకొని కౌగిలించుకునే సంస్కృతి నా రక్తంలో లేదు కొడుకా. ఇవాళ ఎవడెవడు సోషల్ మీడియాలో పెడుతున్నారో, రెచ్చగొడుతున్నారో వారి వివరాలను పైకి పంపించే ప్రయత్నం చేస్తాను" అని ఈటెల రాజేందర్ తన ఆగ్రహాన్ని వెళ్లగక్కారు.

"నీ చరిత్ర ఏంటి? నా చరిత్ర తెలుసా?": కరీంనగర్ **రాజకీయాల్లో ఈటెల ఆధిపత్యం**బండి సంజయ్ రాజకీయ అనుభవాన్ని, చరిత్రను తక్కువ చేసి చూస్తూ ఈటెల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "నీ శక్తి ఏంది? నీ యుక్తి ఏంది? నీ చరిత్ర ఏంది? మా చరిత్ర ఏందో తెలుసా? 2002లో వచ్చాడు ఆ జిల్లాకు (కరీంనగర్). నేను రెండు సార్లు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పని చేశాను. రెండుసార్లు జిల్లా మంత్రిగా పని చేశాను. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని గ్రామాలు లేవు. ఒక్క హుజురాబాద్, కమలాపూర్‌కే పరిమితం కాదు బిడ్డా... కరీంనగర్ జిల్లా మొత్తం నా వెంబడి వచ్చేది. నా చరిత్ర నీకు చాలా తక్కువ తెలుసు కొడుకా" అని ఈటెల రాజేందర్ పేర్కొన్నారు."మళ్లీ చెబుతున్నా... హుజురాబాద్ గడ్డ మీద రేపు ప్రతి ఊరిలో మన వార్డు మెంబర్, నా సర్పంచ్ ఉంటడు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేకి ఎన్ని ఓట్లు వచ్చాయో ఎంపీకి కూడా అన్ని ఓట్లు వేయించాను. ఈ విషయం ఆయన అంతరాత్మకు తెలుసు. 2014 వరకు ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలు కలిపే వచ్చాయి. 2019లో ఆనాడు నువ్వు కరీంనగర్ ఎంపీగా గెలిచినా హుజురాబాద్‌లో టీఆర్ఎస్ పార్టీకి 53 వేలు మెజారిటీ వచ్చింది" అని ఈటెల గుర్తుచేశారు. "కేసీఆర్, వైఎస్సార్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి లాంటి వాళ్లతో కొట్లాడినవాడిని... బండి సంజయ్ లాంటి వాడితో కొట్లాడితే నా పతార ఏం కావాలి" అంటూ ఈటెల రాజేందర్ తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. ఈటెల చేసిన ఈ సంచలన వ్యాఖ్యలు తెలంగాణ బీజేపీలో అంతర్గత విభేదాలను మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉంది. ఈ ఇద్దరు కీలక నేతల మధ్య పోరు రానున్న రోజుల్లో ఎలాంటి మలుపులు తిరుగుతుందో, బీజేపీ భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి.

## పదేళ్లు నేనే సీఎం అని ఎలా చెబుతారు?

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా బహిరంగ సభలో చేసిన వ్యాఖ్యలపై తాజాగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. పదేళ్లు తానే సీఎం అని రేవంత్ చెప్పడం కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకమని, జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్ఠానం ఆదేశాలతోనే ఎన్నిక ఉంటుందని పేర్కొన్నారు.కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా సీఎం ఎన్నిక ఉంటుందన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలంగాణ కాంగ్రెస్‌ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలు చేస్తే సహించబోమని కుండబద్దలుగొట్టారు. నిఖార్సయిన కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ ఇలాంటి వాటిని అనుమతించరని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో కుండపోత

పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. గచ్చిబౌలి, హైటెక్‌సిటీ, మాదాపూర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పలుచోట్ల వర్షపునీరు ప్రధాన రహదారులపై భారీగా నిలిచింది. రోడ్లపై నీరు నిలవడంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. దీంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. కాప్రా పరిధిలోని మల్కారంలో అత్యధికంగా 9.8 సెంటీమీటర్ల వర్షం కురిసింది. అబ్దుల్లాపూర్? మెట్?లో 7.4సెంమీ, మేడ్చల్‌లో 7.1 సెంమీ వర్షం కురిసింది. సికింద్రాబాద్ ప్యాట్నీ నాలా నుంచి పైగా కాలనీలోకి వరద నీరు ప్రవహిస్తుంది. గంట నుంచి కురుస్తున్న వర్షానికి కాలనీలోకి భారీగా వరదనీరు చేరింది. వరద నీరు రాకుండా కంటోన్మెంట్ సిబ్బంది ఇసుక బస్తాలను అడ్డుగా వేశారు. అయినా ఇసుక బస్తాలను సైతం దాటి కాలనీలోకి నీరు ప్రవహిస్తుంది. దీంతో పైగా కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. రంగంలోకి దిగిన ఎస్‌డీఆర్ఎఫ్, హైడ్రా, ట్రాఫిక్, కంటోన్మెంట్ సిబ్బంది స్థానికులనుసురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. జవహర్‌నగర్‌లో రోడ్లపై భారీగా వరద ప్రవహిస్తోంది. శ్రీవేంకటేశ్వర కాలనీని వరద నీరు ముంచెత్తింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు.ఇవాళ మధ్యాహ్నం 2.30 తర్వాత హైదరాబాద్‌లో ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ముందే హెచ్చరించింది. దీంతో అప్రమత్తమైన జీహెచ్ఎంసీ అధికారులు ఆయా ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. అవసరమైతే జీహెచ్ఎంసీ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో నేడు, రేపు ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం సంచాలకులు నాగరత్న ప్రకటించారు. ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఇవాళ జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వివరించారు.

## చిట్ చాట్ చిటపటలు

టెస్ట్‌కు సిద్ధమని ప్రకటించిన కేటీఆర్, గతంలో తాను చేసిన 'వైట్ ఛాలెంజ్'కు రేవంతే పారిపోయాడని గుర్తు చేశారు. అసత్య ఆరోపణలతో రేవంత్ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు.

**'రేవంత్‌కు కంపల్సివ్ లై సింద్రోమ్'** మాజీ మంత్రి హరీష్ రావు కూడా రేవంత్ రెడ్డి చిట్‌చాట్ వ్యాఖ్యలపై తీవ్రంగా ధ్వజమెత్తారు. రేవంత్ బూతులతో ఢిల్లీలో కాలుష్యం పెరిగిందని, కేటీఆర్ రాష్ట్ర గౌరవాన్ని అంతర్జాతీయంగా పెంచితే, సీఎం రేవంత్ బ్యాగులు మోసి తెలంగాణ పరువు తీసారంటూ విమర్శించారు. రేవంత్‌కు 'కంపల్సివ్ లై సింద్రోమ్' (నిరంతరం అబద్ధాలు చెప్పే అలవాటు) ఉందని, రహస్య మంతనాలు రేవంత్‌కే సాధ్యమని హరీష్ రావు ఎద్దేవా చేశారు.రేవంత్ బనకచెర్ల విషయంలో అడ్డంగా దొరికిపోయాడని, చర్చ జరిగిందని కేంద్ర మంత్రి నిమ్మల చెబుతుంటే, రేవంత్ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు.

## రవాణాకు కొత్త శకం!

దేశంలోనే మొట్టమొదటి రకం ప్రయత్నంగా నిలుస్తోంది. ఇటీవల పూర్తయిన ఫైనల్ లొకేషన్ సర్వేతో, ఈ ప్రాజెక్టు దిశగా కీలక అడుగు పడింది. సికింద్రాబాద్ నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లే ఆరు ప్రధాన రైలు మార్గాలతో అనుసంధానం కానున్న ఈ ప్రాజెక్టు, రాష్ట్ర రవాణా వ్యవస్థను విప్లవాత్మకంగా మార్చనుంది.

**564 కి.మీ. మార్గం:** హైదరాబాద్ చుట్టూ నిర్మించే ఈ ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు రాష్ట్ర రవాణా వ్యవస్థకు నిజమైన 'గేమ్ ఛేంజర్' కానుంది. సుమారు 536-564 కిలోమీటర్ల పొడవైన ఈ రైలు మార్గం, సికింద్రాబాద్ నుంచి బయలుదేరి విజయవాడ, గుంటూరు, వరంగల్, నిజామాబాద్, మెదక్, ముంబై-వికారాబాద్ వంటి ఆరు కీలక రైలు మార్గాలతో అనుసంధానించబడుతుంది.దేశంలోనే మొట్టమొదటి రింగ్ రైలు ప్రాజెక్టుగా, ఇది హైదరాబాద్‌లోని ప్రధాన రైల్వే స్టేషన్లైన సికింద్రాబాద్, హైదరాబాద్, నాంపల్లి స్టేషన్లపై ఉండే రద్దీని గణనీయంగా తగ్గిస్తుంది. అంతేకాకుండా, చుట్టుపక్కల జిల్లాలకు సమర్థవంతమైన కనెక్టివిటీని అందించి, ప్రాంతీయ రవాణాను బలోపేతం చేస్తుంది. ఈ ప్రాజెక్టు మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, యాదాద్రి-భువనగిరి, సిద్దిపేట, జనగామ, కామారెడ్డి వంటి 8-10 జిల్లాలను కలుపుతుంది. కొత్త రైల్వే స్టేషన్ల నిర్మాణంతో ఈ ప్రాంతాల్లో ప్రాంతీయ కనెక్టివిటీ మరింత బలపడుతుంది.

**సరుకు రవాణాకు నూతన దారులు** ఈ రింగ్ రైలు మార్గం కేవలం ప్రయాణికులకే కాకుండా, స్థానిక వ్యవసాయ, వ్యాపార, విద్య, ఆరోగ్య, పర్యాటక రంగాలకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. ముఖ్యంగా, రైస్, మొక్కజొన్న, పత్తి, పసుపు వంటి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఈ రైలు మార్గం ఒక పెద్ద అవకాశంగా మారుతుంది.ఈ రైలు మార్గం ప్రధానంగా గూడ్స్ రైళ్లను సికింద్రాబాద్, హైదరాబాద్, నాంపల్లి స్టేషన్ల గుండా వెళ్లకుండా ఇతర రూట్లలోకి మళ్లించడానికి వీలు కల్పిస్తుంది. దీనివల్ల ఈ ప్రధాన స్టేషన్లపై ఒత్తిడి తగ్గి, సరుకు రవాణా సమర్థత పెరుగుతుంది. సిమెంట్, క్లింకర్ వంటి భారీ పరిశ్రమలకు ఈ మార్గం ఒక వరంగా మారనుంది, తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుస్తుంది.

**భవిష్యత్ ప్రణాళికలు: హైదరాబాద్ గ్లోబల్ సిటీ దిశగా**
దక్షిణ మధ్య రైల్వే ఈ ప్రాజెక్టు కోసం మూడు ఎలైన్‌మెంట్ ఆప్షన్లను ప్రతిపాదించింది. వీటిలో ఆప్షన్-2 జనగామ, కామారెడ్డి జిల్లాలను కూడా కలుపుతుంది. ఈ ఆప్షన్లు వివిధ జిల్లాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడ్డాయి, తుది ఎలైన్‌మెంట్ ఖరారు కోసం ప్రస్తుతం విశ్లేషణ జరుగుతోంది.ఈ ప్రాజెక్టు హైదరాబాద్‌లోని రద్దీని తగ్గించడంతో పాటు, రీజినల్ రింగ్ రోడ్‌తో సమన్వయంతో కొత్త శివారు పట్టణాలు, పారిశ్రామిక జోన్ల అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఇది రాష్ట్రంలోని సామాజిక-ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేస్తూ, హైదరాబాద్‌ను ఒక ప్రపంచ స్థాయి నగరంగా మరింత బలోపేతం చేస్తుంది. ఈ రింగ్ రైలు ప్రాజెక్టు తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు

## రాజ్యాంగంపై బీజేపీ 'దాడి'

మైసూర్, జూలై 19: ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలు, మణిపూర్‌లో అదుపు తప్పిన పరిస్థితులపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిప్పులు చెరిగారు. "ప్రధాని మోదీ ఇప్పటివరకు 42 దేశాల్లో పర్యటించారు. కానీ, గత ఏడాదికి పైగా జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న మణిపూర్‌ను సందర్శించడానికి మాత్రం ఆయనకు సమయం లేదా?" అని ఖర్గే నిలదీశారు. కర్ణాటకలోని మైసూరులో రూ. 2,500 కోట్లకుపైగా విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన అనంతరం ఆయన ఈ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "రాజ్యాంగాన్ని హత్య చేశారు" అంటూ ఖర్గే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు రాజ్యాంగాన్ని మార్చడానికి ఎంత ప్రయత్నించినా దేశ ప్రజలు దాన్ని ఎప్పటికీ అనుమతించరని ఆయన స్పష్టం చేశారు. "రాజ్యాంగం వల్లే మోదీ ఒకప్పుడు ముఖ్యమంత్రి అయ్యారు, ప్రస్తుతం ప్రధానమంత్రి అయ్యారు" అని గుర్తుచేస్తూ, రాజ్యాంగ ప్రాముఖ్యతను ఖర్గే ఈ సందర్భంగా నొక్కి చెప్పారు.

**రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్:**
మరోవైపు, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రాపై ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) ఛార్జ్‌షీట్ దాఖలు చేయడంపైనా మల్లికార్జున ఖర్గే తీవ్రంగా స్పందించారు. వాద్రాతో పాటు గాంధీ కుటుంబానికి అపఖ్యాతి తెచ్చేందుకే ఈడీ ఈ ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. అయితే, వారు ఆశించిన ఫలితాలు దక్కవని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకునే ఈడీ ఇలా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. వాద్రాను వేధించడం సరైనది కాదని, ఆయన చేసిన మంచి పనులకు తమ మద్దతు ఉంటుందని ఖర్గే పేర్కొన్నారు.కాంగ్రెస్ 'ల్యాండ్ జిహాద్'కు పాల్పడుతుందంటూ బీజేపీ చేసిన ఆరోపణలపైనా ఖర్గే ఘాటుగా స్పందించారు. "అదేంటో నాకు తెలియదు" అని చెప్తూనే, ఒకవేళ తనకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలనుకుంటే స్వాగతిస్తానని తెలిపారు. వారు ఎప్పుడు చర్యలు తీసుకున్నా, తాను స్పందిస్తానని ఆయన సవాల్ విసిరారు.ప్రధాని విదేశీ పర్యటనలు, రాజ్యాంగ పరిరక్షణ, ఈడీ చర్యలు వంటి అంశాలపై ఖర్గే చేసిన వ్యాఖ్యలు రాబోయే రోజుల్లో దేశ రాజకీయాల్లో ఎలాంటి ప్రకంపనలు సృష్టిస్తాయో చూడాలి.

## టెక్ దిగ్గజాలకు ఈడీ షాక్:

హైదరాబాద్, జూలై 19, 2025: డిజిటల్ ప్రపంచాన్ని శాసిస్తున్న టెక్ దిగ్గజాలైన లిగూగుల్ మరియు మెటా లకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నుండి ఊహించని షాక్ తగిలింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసుల దర్యాప్తులో భాగంగా ఈ రెండు కంపెనీలకు ఈడీ శనివారం సమన్లు జారీ చేసింది. జూలై 21న ఆయా కంపెనీల ప్రతినిధులు విచారణకు హాజరు కావాలని ఆదేశించడంతో, ఈడీ బెట్టింగ్ మాఫియాపై తన పట్టును మరింత బిగిస్తోంది.ఈడీ ఆరోపణల ప్రకారం, మనీలాండరింగ్, హవాలా లావాదేవీలు, ఇతర ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న బెట్టింగ్ యాప్‌లను ఈ రెండు టెక్ దిగ్గజాలు తమ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రమోట్ చేశాయి. ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లకు సంబంధించిన ప్రకటనలు, వెబ్‌సైట్‌లకు గూగుల్, మెటా ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఈ చట్టవిరుద్ధ కార్యకలాపాలను ప్రోత్సహించాయని ఈడీ అభియోగాలు మోపింది.

**ఈడీ ఉచ్చులో 29 మంది ప్రముఖులు:**
**మహాదేవ్ బెట్టింగ్ యాప్, ఫెయిర్‌ప్లే స్కామ్‌లపై ఆరా**
ఇటీవలి కాలంలో ఈడీ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల విస్తృత నెట్‌వర్క్‌ను నిశితంగా పరిశీలిస్తూ వరుసగా చర్యలకు ఉపక్రమిస్తోంది. గత వారం, బెట్టింగ్ అప్లికేషన్‌లను ప్రోత్సహించారనే ఆరోపణలతో పలువురు ప్రముఖ నటులు, టెలివిజన్ హోస్ట్‌లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో సహా 29 మంది వ్యక్తులపై ఈడీ కేసులు నమోదు చేసింది.ఈ బెట్టింగ్ యాప్ కేసుల్లో మహాదేవ్ బెట్టింగ్ యాప్ స్కాం ఒక హై-ప్రొఫైల్ ఆర్థిక కుంభకోణంగా నిలుస్తోంది. దీని మొత్తం విలువ రూ.6,000 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే పలువురు బాలీవుడ్ ప్రముఖులను ఈడీ అధికారులు ప్రశ్నించారు. ఈ స్కాంలో రాజకీయ ముడుపులు అందాయని కూడా తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ యాప్ ప్రమోటర్ల నుంచి రూ. 500 కోట్లకు పైగా అందుకున్నారని ఈడీ ఆరోపించింది.

**ఐపీఎల్ అక్రమ ప్రసారాలు:**
**వయాకామ్ 18కి నష్టం, సెలబ్రిటీలకు చిక్కులు!**
మరో కీలక కేసు ఫెయిర్‌ప్లే ఐపీఎల్ బెట్టింగ్ యాప్కు సంబంధించినది. ఈ యాప్ ఐపీఎల్ మ్యాచ్‌లను చట్టవిరుద్ధంగా ప్రసారం చేయడమే కాకుండా, అనధికార ఆన్‌లైన్ బెట్టింగ్‌కు మార్గం సుగమం చేసింది. దీని వల్ల టోర్నమెంట్ అధికారిక ప్రసార సంస్థ అయిన వయాకామ్ 18కి గణనీయమైన ఆదాయ నష్టం వాటిల్లింది. ఈ దర్యాప్తులో, యాప్‌ను ప్రచారం చేసిన అనేక మంది ప్రముఖులను అధికారులు గుర్తించారు. గతంలో ఈ కేసుకు సంబంధించి అరెస్టులు, వందల కోట్ల విలువైన ఆస్తుల జప్తులు, పలువురు వ్యక్తులపై ఛార్జిషీట్‌లు దాఖలు చేసిన ఘటనలు జరిగాయి. గూగుల్, మెటా వంటి టెక్ దిగ్గజాలకు ఈడీ సమన్లు జారీ చేయడంతో, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల దర్యాప్తు కొత్త మలుపు తీసుకుంది. తమ ప్లాట్‌ఫామ్‌లలో అక్రమ బెట్టింగ్ ప్రకటనలను నియంత్రించడంలో టెక్ కంపెనీల బాధ్యతపై ఈ సమన్లు తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఈ కేసుల్లో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది, ఇది టెక్ పరిశ్రమ, సెలబ్రిటీలు, రాజకీయ నాయకులపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

## హైకోర్టు సీజేగా ప్రమాణస్వీకారం

**హైదరాబాద్:** రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ ( ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాజ్‌భవన్‌లో ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌లుగా ఇప్పటి వరకు ఆరుగురు పనిచేశారు. త్రిపుర హైకోర్టు నుంచి బదిలీపై వచ్చిన జస్టిస్ ఏకే సింగ్ ఏడో చీఫ్ జస్టిస్. ఆయన ప్రమాణ స్వీకారోత్సవానికి హైకోర్టు న్యాయమూర్తులు,



శాసనమండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. కాగా, హైకోర్టులో మొత్తం జడ్జీల సంఖ్య 42 కాగా ప్రస్తుతం 26 మంది పనిచేస్తున్నారు. ఇద్దరు జడ్జీల బదిలీ.. ఒకరి చేరికతో ఆ సంఖ్య 25కు తగ్గింది.

## జీఎస్ఐతో ఎస్ఎల్‌బీసీపై సర్వే

హైదరాబాద్, జూలై 19 : ఎస్ఎల్‌బీసీ పునరుద్ధరణకు సంబంధించి జీఎస్ఐ (జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా), ఎన్జీఆర్ఐ (నేషనల్ జియోఫిజికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్)తో వెంటనే సర్వే నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వానకాలం పంటలకు సమృద్ధి గా నీరు అందించాలని తెలిపారు. సచివాలయంలో శనివారం నీటిపారుదల శాఖ ప్రధానకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్, సలహాదారు అదిత్యనాథ్‌దాస్, సహాయకార్యదర్శి కే శ్రీనివాస్, ఈఎన్సీలు అంజాద్ హుస్సేన్, శ్రీనివాస్, రమేశ్‌బాబు, ఇతర ఉన్నతాధికారుల తో మంత్రి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. వానకాలం పంటలకు నీటివిడుదల, ఎస్ఎల్‌బీసీ పునరుద్ధరణ, ఇరిగేషన్‌శాఖ భూముల పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడూతూ.. సాగునీటి విడుదలపై రూట్‌మ్యాప్ రూపొందించుకొని ముందుకుపోవాలని సూచించారు. వరదలపై అప్రమత్తంగా ఉండాలని, ప్రాజెక్టులను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని, ఇతరశాఖలతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మిగిలిన 10 కిలోమీటర్ల ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జాతీయ భౌగోళిక పరిశోధనా సంస్థ (ఎన్‌జీఆర్ఐ)తో పాటు భారత భూగర్భ సర్వే సంస్థ (జీఎస్ఐ) సహకారంతో ఏరియల్ లైడార్ సర్వేను నిర్వహించనున్నామని వెల్లడించారు.

నేటి సామాన్యుడు
తెలుగు దినపత్రిక THE POWER OF COMMON MAN
ఆదివారం 20-07-2025

# కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం పలికిన నాయకులు.

నేటి సామాన్యుడు ఆలేరు

ఆలేరు పట్టణ కేంద్రంలో ఈరోజు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, పనులను పరిశీలించేందుకు వెళుతుండగా స్పెషల్ ఎక్స్ప్రెస్ రైలు లోమార్గమధ్యలో ఆలేర్ రైల్వే స్టేషన్, ఆగారుచేరుకున్నారు ఈ నేపథ్యంలో భాగంగా,ఆలేరు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్ కిషన్ రెడ్డికిఘన స్వాగతం పలికి శాలువతో సన్మానించి పూల బొక్కెన అందజేశారు, ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ గేటు వద్ద ఫుట్వేర్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ కేంద్రం మంత్రులకు వినతి పత్రం అందజేశారు ఆలేరు రైల్వేస్టేషన్లో పలు సమస్యలను పరిష్కారాలను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ,ను కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి,కీషన్ రెడ్డికి పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు భువనగిరి పార్లమెంటు మాజీ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ జాతీయ నాయకులు గూడూరు నారాయణరెడ్డి,యాదాద్రి జిల్లా భారతీయ జనతా పార్టీఅధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్. సీనియర్ నాయకులు, పసుపు నూరి వీరేశం గుప్తా,పట్టణ అధ్యక్షుడు నందగంగేష్,ఆలేరు మండల బిజెపి అధ్యక్షుడు. పూజారి కుమార్ గౌడ్.యాదాద్రి జిల్లా భారతీయ జనతా పార్టీ ఓబిసి నాయకులు కమిటీ కారి కృష్ణ భారతీయ జనతా పార్టీనాయకులు, ఓబిసి నాయకులు లక్ష్మణ్,ప్రబారి వడ్డెమాన్ నరేందర్, ఎలగందుల సురేష్ బడుగు జాంగిర్, తునికి దశరథ,సుంకరి సృజన్ గౌడ్, భారతీయ జనతా పార్టీ ఆలేరు మండల సోషల్ మీడియా అధికార ప్రతినిధి, ఎలగెల వెంకటేష్, చిలుకూరి నరసింహారెడ్డి, సుభాష్ పూల హనుమంతు కుడికాల, మురళిగజరాజుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది : ఎమ్మెల్యే సామేలు

### తండ్రిని కోల్పోయిన చిన్నారులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే...
### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించాలని వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి....

నేటి సామాన్యుడు తుంగతుర్తి:-

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం మండల పరిధిలోని వెంపటిలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి భవనానికి, తుంగతుర్తిలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. వెంపటి గ్రామానికి చెందిన సన్నాయిల వెంకటేష్ ఇటీవల గుండెపోటుతో మరణించడంతో ఇద్దరు కుమార్తెలు, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను కలవగా ఇద్దరు చిన్నారులకు రూ.50వేల ఫిక్స్ డిపాజిట్ చేస్తానని హామీ ఇచ్చి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసం సన్నబియ్యం



కార్యక్రమాన్ని జిల్లాలోని హుజూర్నగర్ లో ప్రారంభించారని, అలాగే రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను తిరుమలగిరిలో ప్రారంభించారని అన్నారు. ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యుత్తు వంటి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. తుంగతుర్తిలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణం జరుగుతుండగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రావులపల్లికి మార్చారు. కానీ భవనం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వైద్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భవనం మంజూరు చేయించి నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యేకు డాక్టర్ లింగమూర్తి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దయానందం, ఎంపీడీవో శేషు కుమార్, పీఆర్ డీఈ లింగానాయక్, సీడీపీఓ శ్రీజ, మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, దాయం ఝాన్సీరెడ్డి, మాచర్ల అనిల్ క్యాస్ట్రో, యనగందుల సంజీవ, ఉప్పుల రాంబాబు, పెద్దబోయిన అజయ్, ముత్యాల వెంకటేశ్వర్లు, కటకం వెంకటేశ్వర్లు, వీరబోయిన రాములు, అబ్బగాని సత్యనారాయణ, రాజయ్య, మదరబోయిన రవి, పుల్లూరి రమేష్, అంగ న్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..



# ఆధార్ అనుసంధానం తప్పనిసరి

### అధ్యక్షుడు ఇమ్మడి నటరాజ్

నేటి సామాన్యుడు గుండాల

జులై 19 గుండాల వివిధ సమస్యలతో బాధపడుతూ వైద్య శిబిరంలో వికలాంగుల ధ్రువీకరణ పత్రం సదరన్ సర్టిఫికెట్ పొందిన దివ్యాంగులందరూ కేంద్ర ప్రభుత్వం నుండి జారీ చేసిన యు డి ఐ డి కార్డు



సదరన్ సర్టిఫికెట్ తో ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఇమ్మడి నటరాజ్ ఈ సందర్భంగా తెలిపారు

# పాటిమీద,వ్యవసాయ రైతులకు బాట కల్పించాలి. కోరుతూ, పంచాయతీ, కార్యదర్శివానరాశి సాయిలుకి వినతి పత్రం. అందజేసిన రైతు కొంతంసిద్దార్థ

నేటి సామాన్యుడు ఆలేరు

ఈరోజు ఆలేరు మండలం మండల కేంద్రంలోని కొల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయం గ్రామ సభ నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సభలో పలు చర్చ అంశాలు మాట్లాడారు ఇందులో భాగంగా కొల్లూరు పాటిమీద వ్యవసాయ రైతులకు గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ రైతులకు కూలీలకు ట్రాక్టర్లకు వెళ్లేందుకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని దాని ద్వారా జాకీర్దర్ ,కాలంలో ఊట కాలువలు ఉండేవి ఆ ఊట కాలువలను వెంబడి రైతులకు ఆయా పొలాలలో నీరు పొలాలకు మార్గంగా పోయేవి ఆ మార్గం వెంబడి ఇప్పుడు ఊట కాలువలు ఉన్న పక్కన ఉన్న రైతులు ఆ కాలువను మొత్తం కూర్చుని తమ తమ భూమిలలో స్వాధీనం చేసుకున్నారు జాకీర్దర్ కాలంలో ఏదైతే ఊట కాలువలు ఉన్నాయో ఆ కాలువ వెంబడి జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఈజీఎస్ పనుల మీద మంజూరు చేయాలని, మాకు బాట ఏర్పాటు చేయాలని కోరుతూ పాటిమీద వ్యవసాయ రైతు కొంతం.సిద్దార్థ గౌడ్ పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,వ్యవసాయ రైతులు కూలీలు పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం'



రామకృష్ణాపూర్, నేటిసామాన్యుడు : పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు,టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక సూపర్ బజార్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులను ఈ నెల 21 సోమవారం మందమర్రి లోని సాయి మిత్ర గార్డెన్లో కార్మిక శాఖ మంత్రి,చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. రామకృష్ణాపూర్ పట్టణంలో సుమారు 1500 కొత్త రేషన్ కార్డులలో తొలి విడతలో భాగంగా 650 కార్డులను అందించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో గాండ్ల సమ్మయ్య,పుల్లూరి కళ్యాణ్,గండి కుమార్ గౌడ్,కట్ల రమేష్,కుర్మ సురేందర్,సంఘ రవి,పుష్ప,రాజేశ్వరి,సునీత పాల్గొన్నారు.

# "నిర్దేశించిన స్థలాలలో వాహనాలు పార్కింగ్ చేయాలి"



రామకృష్ణాపూర్, నేటిసామాన్యుడు :

గాంధారి మైసమ్మ బోనాల జాతరకు వచ్చే భక్తులు తమకు నిర్దేశించిన స్థలాలలో వాహనాలను పార్కింగ్ చేసి పోలీసులకు సహకరించాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపారు. శనివారం స్థానిక గాంధారి మైసమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో జాతర సందర్భంగా బందోబస్తు నిర్వహించే పోలీస్ సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు శశిధర్ రెడ్డి,ఆకుల అశోక్,హనూక్,ఎస్సైలు పాల్గొన్నారు.

# రైతులకు పంటల బీమా అమలు చేయాలి.

### యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్, నెంబర్. వడ్డేమాన్ నరేందర్

నేటి సామాన్యుడు ఆలేరు



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటిన పంటల బీమా పథకం అమలుపై ఇప్పటివరకు మార్గదర్శకాలు రూపొందించలేదు బిఆర్ఎస్ అయాంలో రద్దయిన పంటల బీమా పథకాన్ని 2024 వానకాలం సీజన్లోని పున ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన గత రెండు సీజన్లో పంటల బీమాపై అడుగు ముందుకు పడలేదు రాష్ట్రంలో వానకాలం సృజన్ ప్రారంభమైనందున వివిధ రకాల పంటలు వేశారు ఈసారైనా పంటల బీమా పథకాన్ని అమలు చేస్తారా లేదా అని రైతులు ఎదురుచూస్తున్నారు పంటల బీమాకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేస్తుంది ఇట్టి పథకంలో తెలంగాణ రాష్ట్రం వెంటనే చేర్చాలని రైతులకు పంట బీమా పథకం అమలు చేసి రైతుల నాదుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిలర్ నెంబర్ వడ్డెమాన్ నరేందర్

# టికెట్ ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



స్టార్ నటుడు పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' సినిమా టికెట్ ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ చిత్రం జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుండగా.. సినిమా విడుదలైన రోజు నుంచి 10 రోజుల వరకు రేట్లు పెంచడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది. మొదట రెండు వారాలు రేట్లు పెంచేందుకు అనుమతి ఇవ్వాలని చిత్ర నిర్మాతలు ప్రభుత్వాన్ని కోరగా.. ప్రభుత్వం తిరస్కరిస్తూ.. 10 రోజుల వరకే అవకాశం ఇచ్చింది. ఇక పెంచిన రేట్లను బట్టి చూసుకుంటే.. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒక్కో టికెట్‌పై లోయర్ క్లాస్‌కి రూ.100 అప్పర్ క్లాస్‌కి రూ.150 పెంచుకునే అవకాశం కల్పించారు. మల్టీప్లెక్స్‌లలో అయితే రూ.200 వరకు పెంచుకోవడానికి అనుమతి లభించింది. మరోవైపు టికెట్ ధరలను పెంచాలంటూ చిత్రబృందం తెలంగాణ ప్రభుత్వాన్ని కూడా కోరినట్లు తెలుస్తుంది. ఈ సినిమాకు క్రిష్, జ్యోతికృష్ణ సంయుక్తంగా దర్శకత్వం వహించగా.. నిధి అగర్వాల్ కథానాయికగా నటించింది. ఏఎం రత్నం నిర్మించారు.

# వార్ 2 ప్లాన్‌లో మార్పులు !



జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ ప్రాజెక్ట్ వార్ 2 బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ మరో లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ చిత్రం స్పై జోనర్‌లో తెరకెక్కుతుండగా.. బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. కాగా ఈ చిత్రానికి సంబంధించిన ఏదో ఒక వార్త నెట్టింట రౌండప్ చేస్తూ హైప్ పెంచేస్తుంది. ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ త్వరలోనే విడుదల చేయనున్నారు. ఇదిలా ఉంటే ఈ మూవీలో వచ్చే స్పెషల్ సాంగ్‌కు సంబంధించిన అప్‌డేట్ ఒకటి వచ్చింది. ఎన్టీఆర్, హృతిక్ రోషన్‌పై వచ్చే పాట విడుదల ప్లాన్‌లో మార్పులు చేసిందట యూనిట్. తాజా టాక్ ప్రకారం వార్ 2 స్పెషల్ సాంగ్‌ను సినిమా విడుదలకు కేవలం ఓ వారం ముందు లాంచ్ చేయనున్నారని బీటౌన్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్.కొన్ని రోజుల క్రితం ఈ స్పెషల్ సాంగ్‌ను ట్రైలర్ కంటే ముందే లాంచ్ చేస్తారని వార్తలు వచ్చాయి. కానీ తాజా టాక్ ప్రకారం ముందు ట్రైలర్ ఆ తర్వాత స్పెషల్ సాంగ్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారట. యశ్ రాజ్ ఫిలింస్ ఈ సాంగ్ ఎలా ఉండబోతున్నది మాత్రం సస్పెన్స్‌లో పెట్టేసి క్యూరియాసిటీ పెంచేస్తుంది. తారక్, హృతిక్ రోషన్ డ్యాన్స్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మరి ట్రైలర్ తర్వాత రాబోయే స్పెషల్ సాంగ్ ఏ రేంజ్‌లో ఉండబోతుందోనని అప్పుడే అంచనాలు భారీగానే పెట్టుకున్నారు మూవీ లవర్స్, అభిమానులు.

# హన్సిక విడాకులు తీసుకోబోతుందా..?



టాలీవుడ్ బ్యూటీ హన్సిక మోత్వానీ వార్తల్లో నిలిచారు. భర్తతో విడాకులు తీసుకోబోతుందని వార్తలు వైరల్ అయ్యాయి. రెండేళ్ల కిందట వ్యాపారవేత్త సోహైల్ కతురియాను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, ఇటీవల వైవాహిక జీవితంలో విభేదాలు నెలకొన్నాయని.. ఈ క్రమంలోనే విడాకులు తీసుకోబోతున్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే ఇద్దరు విడివిడిగా ఉంటున్నారని వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే సోహైల్ కతురియా స్పందించారు. ఓ జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ వీడాకులపై మౌనం స్పందించారు. విడాకులపై వస్తున్న పుకార్లను తోసిపుచ్చారు. కానీ, హన్సిక మాత్రం ఇప్పటి వరకు ఈ అంశంపై స్పందించలేదు. హన్సిక మోత్వానీ తన తల్లితో కలిసి జీవిస్తోందని.. ఆమె భర్త ప్రస్తుతం తన తల్లిదండ్రులతో నివరిస్తున్నాడని ప్రచారం జరిగింది. హన్సిక–సోహైల్ ఇద్దరు డిసెంబర్ 4, 2022న జైపూర్‌లో వివాహం చేసుకున్నారు. ప్రతి ఏడాది పెళ్లి రోజున స్పెషల్ ఫొటోస్ హన్సిక షేర్ చేస్తూ వస్తుంది. గతేడాది డిసెంబర్‌లో సైతం సెకండ్ యానివర్సరీ అంటూ ఓ పోస్ట్ పెట్టింది. అయితే, ప్రస్తుతం విడాకుల వార్తలు వైరల్ అయ్యాయి. ఈ వ్యవహారంపై స్పందించాల్సి ఉంది. గతంలో సోహైల్ హన్సిక చిన్ననాటి ఫ్రెండ్ రింకీ బజాజ్‌ను పెళ్లి చేసుకున్నాడు. ఈ పెళ్లి వేడుకకు హన్సిక సైతం హాజరైంది. కానీ, ఆ బంధం ఎక్కువ రోజులు నిలువలేకపోయింది.ఆ తర్వాత సోహైల్‌కు హన్సిక దగ్గరైంది. కొద్దిరోజులకు ఇద్దరు పెళ్లి చేసుకున్నారు.ఇదిలా ఉండగా.. హన్సిక మోత్వానీ 2003లో బాలనటిగా తన కెరీర్‌ను ప్రారంభించింది. 2007లో తెలుగు సినిమా 'దేశ ముదురు'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత హిందీ, తమిళం, చిత్రాల్లోనూ నటించింది. చివరిసారిగా తెలుగులో 105 నిమిషాలు మూవీలో నటించింది. ప్రస్తుతం హన్సిక చేతిలో నాలుగు చిత్రాలున్నాయి. తమిళంలో రౌడీ బేబి, మ్యాన్, గాంధారి, హిందీలో లవ్ ఎఫైర్ చిత్రాల్లో నటిస్తున్నది.



# తెలుగు ప్రేక్షకులందరికీ నా పాదాభివందనాలు



పారిశ్రామికవేత్త గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి కథానాయకుడిగా ఎంట్రీ ఇచ్చిన చిత్రం జూనియర్. వైరల్ వయ్యారి పాటతో ఫుల్ వైరల్‌గా మారిన ఈ కుర్రాడు జూనియర్‌తో నటుడిగా ఎంట్రీ ఇచ్చాడు. శ్రీలీల, జెనిలియా డిసౌజా, రవిచంద్రన్, రావురమేష్, ఆచ్యుత్ రావు తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు రాధాకృష్ణారెడ్డి దర్శకత్వం వహించగా.. సాయి శివానీ సమర్పణలో వరాహి చలన చిత్ర, సాయి కొర్రపాటి ప్రొడక్షన్ బ్యానర్‌లపై రజనీ కొర్రపాటి నిర్మించారు. తెలుగుతో పాటు కన్నడ భాషలో ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమాకు తెలుగులో మంచి ఆదరణ లభించడంతో తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపాడు నటుడు కిరీటి. ఈ సందర్భంగా ఓ ప్రకటన విడుదల చేశారు.

# 11 ఏళ్ల ఏజ్ గ్యాప్..

గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా గురించి సౌత్ ఆడియెన్స్ కు ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇప్పటికే మెగా పవర్ స్టార్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన నటించి తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. అప్పటికే పలు తెలుగు వెర్షన్ లో విడుదలైన హిందీ చిత్రాలతోనూ దక్షిణాదిన మంచి క్రేజ్ సంపాదించుకుంది. తన అందం, అభియనంతో కేవలం ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే కాకుండా హాలీవుడ్ ఫిల్మ్ ల్లోనూ నటించి మెప్పించింది. కొన్నాళు ఇండియన్ ఫిల్మ్ కు గ్యాప్ ఇచ్చి ఇప్పుడు వరుస పెట్టి సినిమాలు చేస్తోంది. కాగా మిగిలిన సమయం తన భర్త, కొడుకు, ఫ్యామిలీతో గడుపుతోంది. తాజాగా ప్రియాంక చోప్రా తన భర్త గురించి ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. ఆ వివరాల్లోకి వెళితే.. ప్రియాంకా చోప్రా అమెరికన్ సింగర్ నిక్ జోనాస్ ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. వీరి వివాహం 2018 డిసెంబర్ లో రాజస్థాన్ లోని ప్రసిద్ధ ప్యాలెస్ లో ఘనంగా జరిగింది. ఆ తర్వాత ప్రియాంక, నిక్ జోనాస్ తో కలిసి 2022లో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. చిన్నారి మల్టీ మేరి చోప్రా జోనాస్ అని నామకరణం చేశారు. ప్రస్తుతం హ్యాపీ లైఫ్ ను లీడ్ చేస్తోంది. అయితే ప్రియాంకా చోప్రా తనకంటే 11 ఏళ్ల చిన్నవాడైనా నిక్ జోనాస్ ను పెళ్లి చేసుకోవడం విశేషం. జూలై 18న ప్రియాంకా చోప్రా పుట్టిన రోజు వేడుకలను భర్త నిక్ జోనాస్ ఘనంగా నిర్వహించాడు. తన ఫ్యామిలీతో కలిసి మాల్దీవ్స్ లాంటి ఆహోల్లాదకరమైన వాతావరణంలో వేడుక నిర్వహించి ప్రియాంకా చోప్రాకు షాక్ ఇచ్చాడు. ఈ సందర్భంగా ప్రియాంకా చోప్రా ఎమోషనల్ అయ్యింది. తన పుట్టిన రోజున కుటుంబం, అభిమానులు, శ్రేయోభిలాషులు అందరూ తనకు విష్ చేయడం సంతోషంగా ఉందని, అలాగే ఈ యూనివర్స్ తనకు గొప్ప బహుమతిగా తన కుటుంబాన్ని ఇచ్చిందని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం నేను 43వ ఏట అడుగుపెడుతున్న సందర్భంగా మరింత ఆనందంగా ఉందని వివరించింది. ప్రియాంకా చోప్రా గతంలో గ్లోబల్ స్టార్, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన తుఫాన్ అనే చిత్రంలో నటించింది. ఇక ప్రస్తుతం సూపర్ స్టార్ మహేశ్ బాబు సరసన నటిస్తోంది. ఈ చిత్రానికి ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.

# ఇండస్ట్రీ పెద్దలు సాయం చేసి ఉంటే నాన్న బ్రతికేవారు..

టాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు ఫిష్ వెంకట్ జులై 18న రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే.. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఉన్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. వెంకట్ రెండు కిడ్నీలు పూర్తిగా దెబ్బతిన్న కారణంగా డయాలసిస్ చేయాల్సి వచ్చేది. అయితే పరిస్థితి మరింత విషమించడంతో ఆయన మృతి చెందారు. వైద్యులు కిడ్నీ మార్పిడి చేయాలని సూచించినప్పటికీ, దాత దొరకకపోవడం, ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో అవసరమైన చికిత్స అందించలేకపోయారు. ఈ విషయంలో తన తండ్రి ప్రాణాలను రక్షించలేకపోయామని ఫిష్ వెంకట్ కుమార్తె స్రవంతి ఎమోషనల్ అవుతూ చెప్పారు. వైద్యానికి రూ. 50-60 లక్షలు అవసరం అని డాక్టర్లు చెప్పారు. మేము చాలా మందిని సంప్రదించాం, కానీ ఎలాంటి స్పందన రాలేదు. మంచు విష్ణుకు కాల్ చేసినా స్పందన లేదు. ఎవరికి కాల్ చేసినా 'బయట దేశాల్లో ఉన్నారు' అనే సమాధానమే వచ్చింది అని ఆమె వేదన వ్యక్తం చేశారు. ఇటీవల హీరో ప్రభాస్ వైపు నుంచి రూ. 50 లక్షల ఆర్థిక సహాయం వచ్చిందన్న వార్తలు వైరల్ అయినా, అది పూర్తిగా అబద్ధమని వెంకట్ కుటుంబం స్పష్టం చేసింది. ఆ వార్తల తర్వాత కూడా ప్రభాస్ టీంకి ఫోన్ చేశాం. 'సార్‌తో మాట్లాడి చెబుతాం' అన్నారు కానీ, తిరిగి కాల్ రాలేదు. మేము చేసిన ఫోన్‌లకు కూడా స్పందన రాలేదు. అయితే ఈ విషయం ప్రభాస్‌కి తెలిసి ఉండకపోవచ్చు అని అన్నారు.వైద్య ఖర్చులను భరించలేని స్థితిలో ఉన్న ఫిష్ వెంకట్ కుటుంబానికి, కొంతమంది ప్రముఖులు సహాయం చేసినట్టు తెలుస్తోంది. హీరో విశ్వక్ సేన్ సహా మరికొందరు తమ వంతు చేయూతనిచ్చారు. కాగా, తెలంగాణ ప్రభుత్వం తరఫున మంత్రి వాకిటి శ్రీహరి స్పందించి, అన్ని విధాలుగా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ, సకాలంలో కిడ్నీ దాత దొరకకపోవడం, పరిస్థితి విషమించడం వల్ల వెంకట్ కన్నుమూసారు. రామ్ చరణ్‌కి చెందిన క్లింకార ఫౌండేషన్ నుండి పాతిక వేల రూపాయల సాయం అందిందని ఫిష్ వెంకట్ కూతురు పేర్కొంది. నాన్నకి అంత సీరియస్‌గా ఉంటే ఒక్కరు కూడా చూడడానికి రాలేదు. గబ్బర్ సింగ్ టీమ్ మాత్రమే వచ్చారు. డబ్బు సాయం చేసి ఉంటే నాన్న బ్రతికే వారు అని ఫిష్ వెంకట్ కూతురు వాపోయింది. ఎవరికి ఏ కష్టం వచ్చినా సహాయం చేయడానికి తన కొడుకు ఎప్పుడూ ముందుండేవాడు, కానీ ఆయనకి ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఫిష్ వెంకట్ తల్లి కన్నీటి పర్యంతమయ్యారు.

